
"ఈసారయినా ఉగాదికి పట్టుచీరకొనకపోతే ఒప్పుకోను" అంటూ మళ్ళా రికార్డు మొదలెట్టింది అవనిజ.

"మరి... మరి... నాకూ..."

"మరిలేదూ... గిరిలేదు... హరిమీద గిరిపడ్డా నేనొప్పేదిలేదంతే! పసిడి ఊసు నేను ఎత్తలేదు. ఎందుకంటే నింగి నంటిందది. నా కోరికల్లా ఓ మంచి పట్టుచీర మాత్రమే! ఎప్పుడో పెళ్ళిళ్ళలో కట్టుకోడానికనే!" తన మక్కువను విప్పి చెప్పింది అవనిజ.

ఈ మధ్యకాలంలో ఈవిడగారి పిచ్చి ముదిరి పాకాన పడిందనటానికి ఇదో చక్కని ఉదాహరణ. ప్రతి పెళ్ళికి ఈమె వెళ్ళటం, ఎవరో ఒకరు కట్టుకొచ్చిన పట్టుచీరలను చూసి మనసు పారేసుకోవటం, తను అందరిలో చులకన అయిపోయానని, ఆత్మన్యూనత భావంతో కొట్టుకులాడ్డం, ఇంటికొచ్చీరాగానే, పసిపిల్ల మాదిరిగా, పేచీలు పెట్టడం రివాజుగా మారిపోయింది.



వాసుకిదంతా చూస్తుంటే చెడ్డ చిరాకేస్తోంది. కొంటే అయిదు వేలకి తక్కువ కాకుండా ఖరీదయినది కొనాలంట! ఎప్పుడో ఏ పెళ్ళిళ్ళలకో, పండగలకో ఓసారి చుట్టుకోని, విప్పి పారేసేదానికి, అంత ఖరీదుపెట్టి కొనడమా! ఇప్పుడీ అధిక ధరవరల మధ్య బ్రతుకు పోరాటం సాగిస్తూంటే ఈ ఆడాళ్ళకు సంబరాలా! అయినా అర్థం చేసుకోక పీడిస్తూంటారు.

"ఇంత అదాటుగా బాంబు వేస్తే నేనేమయిపోను?" విలవిల లాడుతూ అన్నాడు వాసు.

"ఇది ఈనాడడిగింది కాదు మహాశయా! ఎప్పటికప్పుడు దాట వేస్తున్నారు. నూట యాభయి రూపాయల చీర తెచ్చినా కట్టుకున్న రోజులున్నాయి".

ఆమాటలో అవాస్తవం లేదనే చెప్పవచ్చు. ఉమ్మడి కుటుంబంలో ఉన్నప్పుడు ఖరీదుపెట్టి చీరలు కొనే స్తోమత ఉండేదికాదు వాసుకి. అలాటప్పుడు సర్దుకుని గడిపేది అవనిజ.

అసలే దగ్గర సంబంధం కావటంతో ఆమె కూడా ఏమనుకునేది కాదు. ఇద్దరు పిల్లలతో సరిపెట్టాక, వారి ఆలనా, పాలనతోనే అయిపోయేది అవనిజకు. ఇంతకాలం కోరికలేవీ కోరకున్నా సరే, ఒక్కసారిగా ఖరీదయిన పట్టుచీరె అనగానే డీలాపడిపోయాడు వాసు. ఈసారి కొనకపోతేగానీ వీల్లేదని పట్టుబట్టి మరీ కూర్చుంది. తనను పక్కమీదకు కూడా రానివ్వదేమోనని బెంగపట్టుకున్నది వాసుకి. అదే సందేహంతో ఉన్నా ఒకసారి మచ్చుకి చూడాలని, ఇంటికి వెళ్ళీ వెళ్ళగానే భార్యను ముద్దుల్లో ముంచెత్తాడు వాసు. భర్తను వద్దని వారిస్తూ తప్పించుకున్నది అవనిజ. బిగి కౌగిలికి బెట్టుచేసింది. చేతులతో రారమ్మని పిలుస్తూంటే, విదిల్చి కొట్టింది.


"ఏమి ప్రియతమా! అలిగితివేమి?" అని మురిపెంగా ప్రశ్నించాడు వాసు.

"మీకు తెలియనిదేమున్నది. సర్వమూ తెలిసినవారు. నా కోరికను ఈడేర్చుటలో ఈ విలంబనమేమి?" అన్నది నాటకీయంగా అవనిజ.

"కోరికను తీర్చుటలో ఎట్టి ఆలస్యమునూ లేదు. పైసలు చేతిలో పడ్డ తక్షణమే నీ ఈప్సితము సిద్ధింపచేతును" అని అవనిజను ఒక్కసారి ఎత్తుకుని గిరగిరాతిప్పాడు. అదేంటోగానీ, భర్త స్పర్శ తగలగానే మంచులాగ కరిగిపోయింది. అతను ఎడాపెడా ముద్దులు పెడుతూంటే వద్దనలేకపోయింది. ఆ చేష్టలకు లొంగిపోయి, సయ్యాటలాడింది.

ఇద్దరూ కొద్దిసమయం రసకేళిలో చిందులాడాక సొక్కి, సోలిపోయారు.

అరెరె....!! తన కోరిక తీర్చేదాకా పట్టువిడువకూడదని, దరికి రానివ్వ రాదని భీష్మ ప్రతిన బూనింది. తీరా మగడు చెంతచేరి తను



# పట్టుచీర

## కె.కె.రఘునందన

వును స్పర్శించగానే, అతని కిలికించితాలకి, నీరాజనాలర్పించింది. అందుకే నేమో తను చులకనగా కనిపించి, అతనాడింది ఆట, పాడింది పాటగా చెల్లిపోతోంది.

''ఛీ! మీ పబ్బం మీరు గడిపేసుకున్నారు. ఇక నా కోరికకు తిలోదకా లిచ్చేస్తారు. నెలనెలా వాయిదా వేయడమే పనిగా పెట్టుకున్నారు. ఈసారి మీరు పట్టుచీర తెచ్చాకనే మిమ్మల్ని ముట్టు కోనిచ్చేది'' అని అలిగి మరో వైపుకి తిరిగిపోయింది అవనిజ.

''దాన్నెందుకురా! అలా అల్లరిపెడతావు? దాని ముచ్చట తీర్చేయ కూడదూ!'' తల్లి మంగమ్మ సుతారంగా మందలించి చెప్పింది కొడుకు వాసుకి.

ఎప్పటికయినా తప్పని దానికి వాయిదాలు వేయకుండా కొనడమే మంచిదని తలచాడు వాసు. ఈ నెలలో ఎరియర్ అందాల్సి వుంది కూడా!

***

''మనకొచ్చిన ఎరియర్‌తో ఎవరేం చేయబోతున్నారో దయ చేసి చెబుతారా?'' అని సూపర్నెంట్ జగ్గారావు పెద్దగొంతుతో అడిగాడు.

''నేను కొత్తసెల్ కొందామనుకుంటున్నాను. ఈ పాత మోడల్ వాడి, వాడి బోర్ కొట్టింది. ఎప్పటికప్పుడు వాయిదాలయిపోతోంది'' అన్నది సుధారమణి లంచ్ టయిమ్‌లో.

''నేను మాత్రం విహారయాత్రకోసం వినియోగిస్తాను. రెండు మొక్కులున్నాయి. అవి తీర్చుకోవాలి'' అని ఇదివరలో విషయాలు కొన్ని చెప్పింది అవంతి.

సూర్యనారాయణగారు అందరికీ తన క్యారేజీలోని పప్పును వడ్డించారు. ఆయన తన స్వగ్రామంలోని పెంకుటింటిని మర

మ్మత్తు చేయించదలచినట్టు చెప్పారు.

ఇలా ఎవరికివారు తమ ప్రణాళికను వల్లించారు.

''ఇంక మిగిలింది చరణ్... ఏమోయ్! నీ ప్లాన్ చెప్పావు కావు...'' అని ఒత్తిడి చేసి మరీ అడిగారు అందరూ....

''నేను... ఇప్పుడు చెప్పలేను... అయినా ఇది నాకు చిన్నమొత్తం.... లక్షల్లో అయితే ఏదయినా చేయగలం... ఇదేపాటి....?'' అని అందరినీ నిరాశ పరిచాడు చరణ్.

''మరి నువ్వేం చేస్తావోయ్! వాసూ! నువ్వుకూడా చెప్పకుండా తప్పించుకోవాలని చూస్తున్నావా? మాతో ముచ్చటించవయ్యా! మేమూ ఆనందిస్తాం'' అని మహదేవగారు ఒత్తిడిచేసారు.

మరిచెప్పక తప్పలేదు వాసుకి.

''నేను మా ఆవిడకి పట్టుచీర కొందామనుకుంటున్నాను'' అతడలా అనగానే అందరూ పక్కున నవ్వారు. ఎందుకలా నవ్వారో అర్థం కాక మొహం అదోలా పెట్టేసాడు వాసు.

''అదికాదు మహాశయా! మీ ఆవిడకి పట్టుచీరకొనడానికి ఈ ఎరియర్సే కావలసి వచ్చాయా? పట్టుచీర ఎప్పుడూ కొనలేదా? అందుకనే నవ్వొచ్చింది. పోనీలే మా మాటలతో నువ్వు నీ ప్లాన్ మానేయకు. నీ డబ్బు నీ ఇష్టం...'' అని భుజం తట్టాడు జగ్గారావు.

చివరికి ఎంత ఒత్తిడిచేసినా సరే చరణ్ మాత్రం చెప్పకుండా తప్పించుకున్నాడు.

తరువాత చరణ్ ఒంటరిగా కలిసినప్పుడు అడిగాడు వాసు ''నువ్వేం చేస్తున్నావు?'' అని.

దానికి చరణ్ ముసిముసిగా నవ్వి చెప్పాడు. ''నీలా వెర్రివాడిలా పెళ్ళానికి పట్టుచీర కొనడానికి మాత్రం సిద్ధపడ్డడం లేదు'' అని వింతగా చూశాడు.

''మరి... నేను చేస్తున్న పని నీకూ ఎగతాళిగా అనిపిస్తోంది కదూ!'' అని బాధగా అన్నాడు వాసు.

''చూడు బ్రదర్! యవ్వనమన్నది తిరిగిరానిదని అందరికీ తెలుసు. దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నారు పెద్దలు. దయచేసి నా మాట విన్నట్టయినా నీకో మంచి అనుభవాన్ని చవి చూపిస్తా... పట్టుచీర ప్లాన్ పక్కకి పెట్టేయ్!'' అని మళ్ళా సస్పెన్స్‌లో పెట్టాడు చరణ్.

''ఇప్పటికే నన్ను ఎంతోకాలమయి కొనమంటూ తినేస్తోంది గురూ! ఇప్పుడు ఎరియర్ వచ్చాక కూడా కొనకపోతే ఊరుకుంటుందా చెప్పు!'' ఇంకా తన నిర్ణయం మార్చుకోకుండా చెప్పాడు వాసు.

''ఎరియర్ వచ్చినట్లు చెప్పావా?'' అని అడిగాడు చరణ్.

''లేదు...'' అని వాసు జవాబివ్వగానే ''హమ్మయ్య. రక్షించావ్! ఇప్పుడు నా ప్లాను విను. మీ ఆవిడకి డబ్బు అందినట్టుగా తెలీదు. అందువల్ల నీకొచ్చిన చిక్కులేదు. నిజానికి పట్టుచీర వేలకి వేలు పోసి కొన్నా సరే ఈ ఆడాళ్ళు కట్టుకునేది ఏడాదికోసారి... మిగతా సమయమంతా అది ఇనుప బీరువాలో భద్రంగా ఉంటుంది. దానివల్ల మనకు కలిసొచ్చే లాభం ఏమీ లేదు. మన దగ్గరకు కట్టుకొనొచ్చినా విప్పిపారేయాల్సిందే కదా! అందుకని నేను చెప్పినట్టుగా వింటే ఓ మాంచి అనుభూతిని ప్రసాదిస్తాను. అది నీ జన్మజన్మలకీ గుర్తుండిపోతుంది. ఇప్పుడు కాకపోయినా మరోసారయినా మీ ఆవిడకి పట్టుచీర కోరిక తీర్చకపోవు'' అన్నాడు చరణ్.

''చరణ్! నువ్వనేదేమిటో నాకస్సలు అర్థం కావటం లేదు. కాస్త వివరంగా చెప్పు'' అని సందేహంగా చూసాడు వాసు.

''చెప్పను... చూపిస్తాను... పద.... ఎప్పుడూ ఒకటే తిండి... ఒకటే బట్ట... ఒకేప్రాంతంలో నివాసం బోర్ కొట్టవూ! అందుకే చిన్నమార్పులు చేసుకుంటే జీవితంలో మజా ఉంటుంది. నేను చూపించే మార్పేదో స్వయంగా నువ్వే చూద్దూగాని.... వయసు పెరిగినా మనసు ఆహ్లాదంగా అనిపించాలంటే కొత్త అనుభవాలు చవి చూడక తప్పదు. అప్పుడే జీవితం హుషారుగా సాగుతుంది'' అని హీరోహోండా మీద తన ప్రతాపం చూపించి ఒక్క అయిదు నిముషాల్లో ఒక భవనం ముందు దించాడు. వాసుకిదంతా అయోమయంగా అనిపిస్తోంది.

''ఇదే స్వర్గధామం... లోనికి పద'' అని లోపలికి తీసుకెళ్ళాడు చరణ్.

పాలరాతిగచ్చు... సినిమాసెట్టింగ్ మాదిరిగా ఉందక్కడ. మొదట నిశ్శబ్దం.... తరువాత కిలకిలా నవ్వుల పువ్వులు వెదజల్లబడ్డాయి. ఓ లావుగా ఉన్నావిడ వెనకాతల అందమయిన అమ్మాయిలు వచ్చివాలారు.

''వీళ్ళుకాదు... మొన్న చూపించారే! అదే! మునీర... ఆ పాలకోవా కావాలి. పిలుస్తారా... ప్లీజ్!'' అని చెప్పాడు చరణ్.

ఆ వెంటనే సెల్‌కి చేసింది ఓనరమ్మ. పావుగంటలో వాలిందో చిలుక.

చరణ్ విష్ చేసాడు. నవ్వింది అమ్మాయి. 'ఇప్పుడొస్తారా.. లేక..' అని అడిగింది వాలు చూపులతో కవ్విస్తూ...

నఖశిఖపర్యంతం పరీక్షగా చూశాడు వాసు. వెన్నెల కుప్పలాటి సోయగం... నెమలి హొయలు.. ఊరించే అవయవ సంపద... ఏవో తెలియని లోకాల్లోకి పోయాడు.

''ఈమె మునీరని మంచి ఫిగర్... చాలా బిజీ.... మచ్చుకి చూపించా... తరువాత నీ ఇష్టం. నేను వెళ్ళి అరగంటలో వస్తా... ఇక్కడే వేచి ఉండు...'' అని లోనికి వెళ్లాడు చరణ్ మునీర భుజంపై చుట్టూరా చేతులేసి తీసుకెళుతూ...

అరగంట తరువాత వచ్చాడు... చరణ్‌తో పాటు వాసు నడిచాడు. కొంత దూరం వెళ్ళాక బండి ఆపి అన్నాడు. ''చూడు. అందాలను అనుభవించడానికయినా యోగం ఉండాలి. మీ ఆవిడకి పట్టుచీర కొంటే కలిగే ఆనందం కంటే పట్టు తేనెలాంటి మునీరను పొందటంలో వేయి రెట్లెక్కువ.... ఇప్పటికి వాయిదా వేసి అరుదుగా దొరికే ఇటువంటి అవకాశం అందిపుచ్చుకో...'' అని చిలక్కి చెప్పినట్టుగా చెప్పాడు చరణ్.

అతను వెళ్ళిపోయాక తీవ్ర ఆలోచనలో పడ్డాడు వాసు. ఇంట్లోకి అడుగు పెట్టగానే ఆనందంతో ఎదురుగా వచ్చింది అవనిజ. ఆమె ఆ సంతోషంలో ఏమడగబోతోందో అతనికి అర్థయిపోయింది.

''ఏరా! వాసూ! కోడలు పిల్ల నీకోసం కళ్ళు కాయలు కాచేలాగ ఎదురు చూస్తోందిరా పాపం. ఎరియర్స్ అందాయా! పట్టుచీర కొనేసావా?'' అని వంట గదిలోంచి బయటకు వచ్చి అడిగింది వాసు తల్లి మంగమ్మ. తాను ఎరియర్ అందినట్టుగా ఏ మాత్రం నోరుజారినా సరే వీళ్ళతో చికాకే!

అందుకనే చిన్న అబద్ధంతో ఈనెలలో రాలేదని, మాటదాటవేశాడు.

''అయినా అమ్మతో చెప్పేస్తే తప్ప నేను లొంగననా నీ ఉద్దేశ్యం? ఇప్పుడు కాకపోతే మరో నెలలోనయినా డబ్బు అందకపోదు. అప్పుడు నీ పట్టుచీర

కవిత



## మొదటి అధ్యాయం

మర్రి ఊడల ఊయలలూగిన
చిన్ననాటి ఊసులు
ఏ 'హార్డ్ డిస్క్'లో భద్రపర్చుకోను?
'హార్ట్' డిస్క్‌లో తప్ప.

నేస్తగాళ్ళతో చెట్టాపట్టాలేసుకు
రైలు పట్టాలపై దొర్లిన బాల్యం
కంటి ముందు ఊహల 'ఎల్సీడీ'పై
ఇప్పటికీ 'స్క్రీన్ సేవరే'.

మా చేతిరాళ్ళ గురితప్ప
ఏ ద్రవ్యోల్బణాల దెబ్బలెరుగని
మామిడి చెట్టు 'మెమరీ'లో
మేమింకా స్టోర్ అయ్యే ఉంటాం.

కంచమ్మ చెరువులో కార్తీక స్నానాలు,
శివాలయం చుట్టూ ప్రదక్షిణలు
'రీ రన్' అయినప్పుడల్లా
అప్పుడు చలికి తనువొణికినట్లే,
ఇప్పుడు కంటిలో చెమ్మతో
మనసు వొణుకుతుంది.

రైల్వే బ్రిడ్జిపై నుండి చూస్తే కన్పించే
రామనవమి ఉత్సవ శోభ
కళ్ళల్లో 'రిఫ్రెష్' అవుతుంటే,
ఏ 'వైరస్' అంటగలదు ఈ సిస్టమ్‌ని?
పూర్ణ విరామంలా సిస్టమ్ 'క్రాష్' అయితే తప్ప
తుడిచి పెట్టుకుపోని 'బయోమేగ్నటిక్' గురుతులవి.
జీవితపు తొలి అధ్యాయంలో పేజీలవి.

-మల్లారెడ్డి మురళీమోహన్

09034179713

కోరిక తీరకపోదు. నీ ఒంటి సొంపులు నేనప్పుడు చూడకాపోను'' అని తీయని పొగడ్తల్లో ముంచెత్తి, ఆమెను నిరాశావాదం నుండి బయట పడేశాడు వాసు. అదే సందని తలచి, కౌగిలిలో బంధించాడు.

అప్పుడతని చేష్టలు భార్యతో... ఆలోచనలు వెన్నెలబొమ్మ మునీరతో...

హమ్మయ్య! ఇప్పటికి గండం నుండి గట్టెక్కాడు...

***

అయిదు రోజుల తరువాత....

''వెరీగుడ్! నీ అభిప్రాయం మార్చుకున్నందుకు థాంక్స్! అందాల మునీరతో నీకు ఘనమయిన విందు ఎప్పుడోగాని, లభించదు కదా!'' అని మిత్రుడి నిర్ణయాన్ని విన్న తరువాత అభినందిస్తూ అన్నాడు చరణ్.

తనతోపాటుగా వాసుని తీసుకెళ్ళాడు. ముందే చెప్పకపోవడం వల్ల మునీర సిద్ధంగా లేదు. ఆమెకు కబురు పంపించామని చెప్పారు. ఆమె వచ్చేలోగా బయట నిరీక్షిస్తామని చెప్పి తీసుకొచ్చాడు చరణ్. తను ఇప్పుడే వస్తానని, వాళ్ళు లోపలికి రమ్మని పిలుస్తే వెళ్ళమని చెప్పి బండి మీద వెళ్ళిపోయాడు చరణ్. దాంతో ఒంటరిగా ఒక చెట్టు దగ్గర నిలుచున్నాడు వాసు. ఆ సమయంలో గుండెల్లో ఓ విధమయిన గుబులు మొదలయింది. అందాలందుకునే ముందు అతని గుండె చప్పుడు అతనికే వినిపిస్తోంది. అతనాలోచనల్లో పడ్డాడు.

ఆ భవనంలోంచి ఓ కుర్రాడొచ్చి పిలిచాడు. వెళ్ళాడు వాసు. చరణ్ లేకపోవడంతో భయంగా అనిపించింది. తడబడే అడుగులతో నడిచాడు. లోపలికి వెళ్లమన్నట్టు సైగ చేసింది. మెల్లగా తలుపుతోశాడు. లోపల పట్టుపరుపు మీద విలాసంగా బోర్లా పడుక్కుని, కాళ్ళను పైకెత్తి తపతపలాడిస్తూంది మునీర. కవ్విస్తూ నవ్వింది.

''కమాన్ డియర్!'' అని సోగ కళ్ళతో చూపులు విసిరింది. పారదర్శక నైటీ లోంచి అవయవ స్పష్టీకరణ.... ఎదసంపదలు రారమ్మంటూ ఆహ్వానం పలుకుతున్నాయి.

అధరాలను మునిపంటను నొక్కింది. వాసును ఆమె బెడ్ పైకి లాగింది.

''ముందు పేమెంట్... తర్వాత బెడ్‌పై పార్టనర్‌షిప్'' అని వయ్యారంగా కన్ను గీటింది. జేబులోంచి అయిదువేల రూపాయలను ఆమె చేతిలో పెట్టేసాడు. అప్పుడు అతన్ని తన కౌగిట్లో బంధించేసింది మునీర. తన పాలరాతి సౌందర్యంలో.

మునిగిపోయాక వేడి రాజుకుంది. వలువలొక్కక్కటిగా విడువబడ్డాయి. మాటలకంటే చేతలే మిక్కటమై మించిపోయాయి. సన్నని నడుము మీద పట్టు బిగించాడు. అధరాలను అందుకుని అమృతాన్ని గ్రోలాడు. అతనికిప్పుడు పరిసరాలు గుర్తుకి రావటం లేదు. తన్మయత్వం ఆవహించింది. చలాకీతనం పెచ్చుమీరి చిలిపి చేష్టలకు ఉసిగొలిపింది. ఎక్కడ ఆనందాలుంటాయో అక్కడంతా శోధించాడు. కలగలసి పోయాడు. చివరికి ఆమెను ఒక్కసారిగా కరుచుకుపోయాడు.

ఏదో చప్పుడు అయితే ఉలిక్కిపడి ఇహంలోకి వచ్చాడు వాసు. అతని చూపులు భవంతివైపు తిరిగాయి. అదేంటి.. ఖాకీ బట్టలవాళ్ళు. అమ్మో! పోలీసులు... మెల్లగా చెట్టుచాటుకి తప్పుకున్నాడు వాసు. గుండె దడదడ లాడి పోయింది. ఎవరినో జీపెక్కించారు.

ఒక పావుగంట అటూ ఇటూ చూసి బండి తీసాడు. సరిగ్గా మరొక అరగంటకి చరణ్ వచ్చి కలిసాడు.

''హమ్మయ్య! నీకేమయినా అయిందేమోనని కంగారు పడ్డాను. వాళ్ళు మామూళ్ళు ఇవ్వలేదని రెయిడ్ చేసారంతే! ఒక్కొక్కరి దగ్గర అయిదువేలు వసూలు చేసారట! నీకు అయిదు వేలు మిగిలాయి. మరోసారి మునీరతో అనుభవాలను పంచుకోడానికే కాబోలు! ఈ డబ్బును వెర్రివాడిలాగ పట్టుచీర కోసం ఖర్చు పెట్టేయకు. ఈసారి మాంచి రూమ్ ఒకటి చూసి ఏర్పాటు చేస్తా. రెడీగా ఉండు'' అని చెప్పేసి వేగంగా వెళ్ళిపోయాడు చరణ్.

***

''ఏమండీ! నన్ను క్షమించండి!'' అలా ఎందుకంటూందో ఏ మాత్రం అర్థం కాని వాసు భార్య అవనిజ వంక చిత్రంగా చూసాడు.

''మరి... మిమ్మల్ని మాటిమాటికి, పట్టుచీర పేరుతో, సతాయిస్తున్నాను కదండీ! అసలే మీకు ఖర్చులు విపరీతంగా ఉంటున్నాయి. ఆ అయిదు వేలూ ఉంటే మీకు మరో ఖర్చుకి ఉపయోగపడతాయి కదా! మీరు కొనకపోయినా నేనేమనుకోనే లెండి.

అయినా నేను కట్టుకునేది ఎప్పుడో కదా! దాని కోసం ఇంత రాద్ధాంతం ఎందుకు చేసానా అనిపించింది. మిమ్మల్ని ఇంతకాలం ఎందుకు బాధ పెట్టనా అని ఎంత బాధపడ్డానో!'' అని భర్త వాసుని కరుచుకు పోయింది అవనిజ.

సన్నగా ఆమె కన్నీళ్ళు పెట్టుకున్నది.

అవనిజలో ఆ మార్పుకి కారణం తల్లి మంగమ్మ చెప్పనే చెప్పింది. ''ఎదురింటి విమల తన భర్తను స్కూటీ కొనమని వేధించి సాధించటం వల్ల రానురాను వారిద్దరి నడుమ పొరపొచ్చాలు ఏర్పడి క్రమేపి రాజుకున్నాయట! దాంతో విమల భర్త ఆత్మహత్యకు పూనుకున్నాడట! అతన్ని రక్షించేసరికి తాతలు దిగివచ్చారట. అది మొదలు భర్తను పీడించటం మానుకున్నదట! ఈ వార్త విన్నది మొదలు నీ భార్య నువ్వేమయిపోతావోనని, నానా కంగారు ఎత్తిపోతోంది. నువ్వింతదాకా రాకపోయే సరికి బెంగ పెట్టేసుకుంది''.

శ్రీమతి కోరికను తను తృణపాయంగా తలచాడు. ఒకసారెప్పుడో కాని కట్టుకోని పట్టుచీరకు తను అంత ప్రాధాన్యతను ఇవ్వడం దండగనుకున్నాడు. పక్కవారి మాటల ప్రలోభాలకు లొంగి, క్షణికమైన పరాయి సుఖాల కోసం వెంపర్లాడుతూ అడ్డదారులంట పయనించాడు. కాని, ఆమె మాత్రం భర్తే దైవంగా తలచి తన మూలంగా భర్త ఏమయిపోతాడోనని, కోరికను కూడా త్యజించాలనుకున్నది.

ఈ సంఘటన జరిగాక వాసు మనసుకి కర్తవ్య బోధ జరిగింది.

వెంటనే తను మనసులో నిర్ణయించుకున్నదానిని ఆచరణలో పెట్టాలనుకుని ''అవనీ! నువ్వు వెంటనే తయారవు... బజారుకు వెళదాం!'' అనగానే ఎందుకో అర్థం కాకపోయినా తలూపింది అవనిజ.



## కాజల్ సరికొత్త జోడి!

ఒక సినిమాలో నటించిన హీరో పక్కన తిరిగి నటించకూడదన్న నిబంధన కాజల్ తనకు తానుగా విధించుకుంది. అందుకే గతంలో తనతో చేసిన హీరోలందరికీ 'నో' చెప్పేసింది. కొందరు హీరోలు ఆశ చావక ఆమె వెనుక తిరిగి తిరిగి విసిగిపోయారు కూడా. అయితే అలాంటి కష్టాలు పడకుండా ఓ యువ హీరోకి కాజల్ ఓకే చెప్పేసింది. అదే...'ఏం మాయ చేసావె'అంటూ తెలుగు అభిమానులను మాయ చేసిన నాగచైతన్య సరసన నటించబోతోంది. ఈ విషయాన్ని పలువురు టాలీవుడ్ హీరోలు జీర్ణించుకోలేకపోతున్నారట!

***

''నువ్వు నాకిప్పుడు నచ్చావురా వాసూ! పిల్ల అడిగినన్నాళ్ళు కొనకపోయినా నీకిప్పుడు బుద్ధిపుట్టి, దాన్ని తీసుకెళ్ళి మరీ కొన్నావు. ఇతరుల కోరికను పోల్చి కొనిపెడితే ఉన్న ఆనందం బలవంతంగా తీర్చటంలో ఉండదురా!'' అని అభినందనల్లో ముంచెత్తింది మంగమ్మ కొడుకును.

ఇంక అవనిజ సంతోషానికి అంతూపొంతూ లేదు. పట్టుచీర ప్యాకెట్‌ను బీరువాలో పెడుతూ మురిసిపోతూంటే... అనిపించింది వాసుకి. పట్టు చీర ఏడాదికోసారి కట్టుకున్నా, భర్త తన మనసును తెలుసుకుని కోరికను తీర్చాడు అనే అందమయిన తీపి జ్ఞాపిక బీరువాలో భద్రంగా దాచుకున్న పట్టుచీరలా ఆమె హృదయంలో స్థాపించుకుపోతుందని...

ఈ విషయం గ్రహింపులోకి రాకనే కొంతకాలం మనోవైకల్యానికి గురయ్యాడు వాసు.

ఇప్పుడతనికి గుండెల్లోకి ఎవరో చేయిపెట్టి వెలితినంతా తొలగించి, కల్మషాన్ని కడిగేసినట్లనిపించింది. ఆ భావం కలిగాకనే, అతనిలో అమూల్యమైన ఆనందం లభ్యమయింది.

*

రచయిత సెల్ నెం: 94926 20382